# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 300 | బుధవారం | 02 - 04 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in


# తెలంగాణ ప్రభుత్వంపై.. మావోయిస్టు పార్టీ ఆగ్రహం?

**హైదరాబాద్,తెలంగాణముచ్చట్లు :**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా మారిన ఉస్మానియా యూనివర్సిటీ పోరాటాలు అందరికీ తెలిసిందే. ఓయూ కేంద్రంగా ఏళ్లతరబడి విద్యార్థులు చేసిన నిరసనలు ,ఆందోళనలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే కదిలించిన ఘటనలు తెలిసిందే. అంతెందుకు తెలంగాణ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటూ అప్పట్లో చేసిన ప్రకటనతో ఓయూ ఒక్కసారిగా భగ్గుమంది. ఆ మంటలు ఏకంగా కేంద్ర నిర్ణయాన్ని పునరాలోలించే పరిస్దితికి తీసుకెళ్లింది. తెలంగాణ ఏర్పాటు చేయక తప్పని పరిస్దితికి తీసుకొచ్చింది ఓయూలోని ఆందోళనలు, నిరసనలు అంతలా చరిత్ర సృష్టించాయి. విద్యార్ది ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన ఓయూలో ఇప్పుడు నిరసనలు, ఆందోళనలు చేయొద్దు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టడంపై ఇప్పటికే విద్యార్ది సంఘాలు భగ్గుమంటూ, ప్రతీ రోజూ నిరసనలు చేస్తుంటే.. తాజాగా మావోయిస్టు పార్టీ తీవ్రంగా స్పందించింది. ఓయూలో నిర్భంద ఆంక్షలు, హెచ్ సీయూలో భూముల వేలం ప్రక్రియ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. యూనివర్సిటీ భూములను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి పథకాన్ని రూపొందించారని అందులో భాగంగానే యూనివర్సిటీలో ఘోరమైన నిరంకుశ పాలన కొనసాగుతున్నదని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో తాజాగా లేఖ విడుదల చేయడం కలకలం రేపుతోంది. పాలకుల విధానాల వలన గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఈరోజు విడుదల చేసిన లేఖలో మావోయిస్టు పార్టీ ధ్వజమెత్తింది. రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధతను పట్టించుకోకుండా 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెడుతున్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతును నొక్కేస్తున్నారని మండిపడింది. నియంతృత్వ విధానాలను అమలు చేస్తూ కనీస పౌర స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించింది మావోయిస్టు పార్టీ. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందో ళనలు, ధర్నాలు, నిరసనలు చేయకూడదని ఈ నెల 13న ఓయూ రిజస్ట్రార్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన వారినీ కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించిందని, యూనివర్సిటీల్లో విద్యార్థుల పోరాటాలను అణిచివేయడానికి ఈ నిషేదాజ్ఞలు విధించారని ఆరోపించింది. ఓయూలో ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యల రాజ్యాంగ విరుద్ధం అని అప్రజాస్వామికం అని ధ్వజమెత్తింది. ఇలాంటి నిరంకుశత్వ చర్యలు దేశ భవిష్యత్తును నాశనం చేస్తాయని పేర్కొంది.విద్యను ప్రైవేట్ పరం చేసిన కార్పోరేట్లకు అప్పగించడానికే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని పేర్కొంది. ఓయూ యునివర్సిటీ విద్యార్థులు నిజాం మొదలు నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారని దేశ రాజకీయాల్లో తెలంగాణ సామాజిక, రాజకీయ ఆర్థిక పోరాటాలలో క్రియాశీలంగా పాల్గొన్నారు. విద్యార్థులు కేవలం సమస్యలకే పరిమితం కాలేదు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి అనేక త్యాగాలు చేశారని లేఖలో ప్రస్తావించింది. నేడు చాలా మంది అనుభవిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక ఫలాలన్నీ విద్యార్థులు చేసిన వీరోచిత పోరాటాల ఫలితమేనని, కానీ నేడు దోపిడీ పాలక వర్గాలు మాత్రం దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల ప్రయోజనాలను రక్షించడమే తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని ధ్వజమెత్తింది. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వం విధించిన నిర్భంద ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఈ ఆంక్షలను ఎత్తివేసే వరకు విద్యార్థులంతా ఐక్యంగా పోరాడాలని ఈ లేఖలో మావోయిస్టు పార్టీ పిలిపునిచ్చింది.



# స్వగ్రామానికి మావోయిస్టు రేణుక మృతదేహం

**జనగామ, తెలంగాణ ముచ్చట్లు :**



మరో మావోయిస్టు నాయకురాలు నేలకొరిగింది. గుమ్మడవెల్లి రేణుక, అలియాస్ చైతు, అలియాస్ సరస్వతి అలియాస్ భాను నిన్న చత్తీస్ గడ్ లో జరిగిన ఎన్కౌంటర్‌లో మృతి చెందింది. బీజాపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో రిజర్వ్ గార్డ్స్ (టీఆర్ జీ) గిడం, బీజాపూర్‌లోని బైరంగూడ పోలీస్ స్టేషన్ సరిహద్దు గ్రామాలైన నెల్లడ, అకేలి, బెల్మర్ ప్రాంతాల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎన్కౌంటర్ లో గుమ్మడవెల్లి రేణుక అలియాస్ చైతు ఆలియాస్ సరస్వతి ఆలియాస్ భాను మృతి చెందినట్లుగా, ఆమెది తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంగా బస్తార్ ఐజి సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. రేణుక మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు, దివంగత శాఖమూరి అప్పారావు భార్య. రేణుక పై తెలంగాణలో రూ 20 లక్షలు, చతీస్‌గడ్‌లో రూ 25 లక్షల రివార్డు ఉంది. 29 ఏండ్లుగా ఉద్యమంలో పనిచేసిన రేణుక తెలంగాణలో జరిగిన పలు కీలక ఆపరేషన్ లోను పాల్గొన్నారు. నాటి ఉమ్మడి.. ■ మిగతా 3లో..



# కొనేందుకు ప్రభుత్వం సిద్ధం

**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు :**

జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు.ఈరోజు నుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ప్రభుత్వాన్ని అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించాలని కోరారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలు త్వరగా పూర్తిచేసి పంటలకు నీళ్లు అందిస్తామని... రైతులకు ఇబ్బంది అయినా అందరూ సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# సహకార ప్రగ్యా పథకం పురోగతి వివరాలేంటి..?

**- తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ శిక్షణా కేంద్రాల సంఖ్య ఎంత..?**
**- లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**


**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

సహకార ప్రగ్యా పథకం పురోగతి వివరాలు తెలపాలని, దేశవ్యాప్తంగా ప్రాంతీయ శిక్షణా కేంద్రాల సంఖ్యను పెంచాలని యోచిస్తే.. ఆ వివరాలేమిటో చెప్పాల్సిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. దీనికి కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

**కేంద్రమంత్రి అమిత్ షా తెలిపిన వివరాలు ఇలా..**

- నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ సీడీసీ) కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఒక చట్టబద్ధమైన కార్పొరేషన్.
- కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ద్వారా ప్రవేశపెట్టిన ఒక ప్రత్యేక పథకమే ఈ..సహకార ప్రగ్యా.
- సహకార సంఘాలు, సభ్యులను శక్తివంతం చేయడానికి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు నిర్వహించడం ప్రధాన లక్ష్యం.
- అందులో భాగంగానే..సహకార సంస్థలను ఆధునీకరిస్తూ.. డిజిటలైజ్ చేస్తూ.. గ్రామీణాభివృద్ధిని కాంక్షిస్తున్నాం.
- శిక్షణ, పరిశోధన మరియు కన్సల్టెన్సీ వింగ్‌గా పనిచేస్తున్న లక్ష్మణరావు ఇనామ్‌దార్ నేషనల్ అకాడమీ ఫర్ కోఆపరేటివ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఎల్ఐఎన్ఏసీ) ద్వారా సహకార ప్రగ్యాను అమలు చేస్తున్నాం. 2018-19 నుంచి ఈ ఏడాది.. ఫిబ్రవరి 28వ తేదీ నాటికి..మొత్తం 1,95,567 మందికి లబ్ధి చేకూరింది.
- తెలంగాణ రాష్ట్రంలో పథకాన్ని అమలు చేయడానికి హైదరాబాద్‌లో ఒక ప్రాంతీయ శిక్షణా కేంద్రం కలదు.

# 2026 నాటికి పూర్తిగా అంతం చేస్తాం?



**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**

2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు.'నేడు భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంభిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోం మంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికా ర్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలా పాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం.. ■ మిగతా 3లో..



# ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.90.50లక్షలు

**- మంత్రి పొంగులేటి చొరవతో సుడా నుంచి నిధులు మంజూరు**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సుడా నుంచి రూ.90. 50లక్షల విడుదల అయ్యాయి. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులు ధృవీకరించారు. ప్రధానంగా వేసవి అధికంగా ఉండటంతో దానిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు సమస్య తలెత్తకుండా వాటి పరిష్కారం కోసం రూ.50లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన డివిజన్ల సుంద రీకరణలో భాగంగా డివైడర్ల మధ్య మొక్కల ఏర్పాటుకు రూ.15.50లక్షలు, అదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని, భద్రతను దృష్టిలో ఉంచుకుని శానిటేషన్, ఎల్ఈడీ వీధిలైట్ల ఏర్పాటుకు రూ. 25లక్షల కేటాయింపు జరిగింది. ఇతర మున్సిపాలిటీలకు ధీటూగా ఏదులాపురం మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి విశేష కృషి చేస్తున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నిధుల విడుదల పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు.



# రాజధానికి వెళ్లకుండా సీపీఎం నేతల అరెస్టు!

**- అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**
**సర్వేశ్వరరావు (సీపీఐ(ఏం) పట్టణ కార్యదర్శి!**

**సత్తుపల్లి,ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీకు చెందిన 400 ఎకరాల భూములను వేలం వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం విద్యార్థులు తలపెట్టిన పోరాటానికి సీపీఐ(ఏం) మద్దతు తెలుపుతూ ప్రత్యక్ష పోరాటంలో పాల్గొనాలని తమ కార్యకర్తలకు పిలుపునిచ్చింది.అట్టి పోరుకు సత్తుపల్లి సిపిఎం నేతలను రాజధానికి వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేశారు.అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థి లోకానికి ద్రోహం చేస్తూ కార్పొరేట్లకు భూములు కట్ట బెడితే గత పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మీ గతి కూడా అంతే అవుతుందని కాంగ్రెస్ సర్కారును కొలికపోగు ఎద్దేవా చేశారు.అరెస్టయిన వారిలో జిల్లా కమిటి సభ్యులు జాజిరి శ్రీనివాస్,పట్టణ కమిటి సభ్యులు రావుల రాజ బాబు, డివిజన్ పార్టీ కార్యాలయ కార్యదర్శి చప్పిడి భాస్కర్‌లు వున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం





**– సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామాల్లో జరిగిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేదవాడు తృప్తిగా భోజనం చేయాలనే సద్దుదేశ్యంతో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని పేర్కొన్నారు.

# మందా కృష్ణ మరువలేని మహెూన్నత వ్యక్తి!



**– జాతోద్ధరణకు శ్రమించిన ఆయుధం:కలపాల యేసు**
**(ఎమ్మార్పీఎస్ జిల్లా నేత)**

**సత్తుపల్లి,ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:**
మాదిగలు మరువలేని,మరువకూడని మహెూన్నత వ్యక్తి మందా కృష్ణ అని ఎమ్మార్పీఎస్ జిల్లా నేత కలపాల యేసు అన్నారు.మంగళవారం ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని జయలక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన ఏ.బి.సి.డి.వర్గీకరణ పొందిన విజయోత్సవ సభలో పాల్గొన్న కలపాల మాట్లాడుతూ.. జాతోద్ధరణకు శ్రమించిన వజ్రాయుధం కృష్ణ అని కొనియాడారు.పాలకులు అమలు చేసే వరకు పోరాటాలకు మాదిగ బిడ్డలు సిద్ధంగా ఉండాలని డప్పు మోగించి తెలిపారు.ముందుగా మందా కృష్ణ ఫ్లెక్సీకు పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో అరెంపుల సాంబయ్య,కిన్నెర,రత్నకుమార్,గుండాల వీరయ్య,నకరకంటి జమలయ్య, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు,పుట్టా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్ వ్యతిరేక మహా ధర్నాలో పాల్గొన్న అడ్వకేట్ సాదిక్ షేక్

**-సమ్మాన్ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్**







**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖాలీద్ సైఫుల్లా రెహ్మాని జనరల్ సెక్రటరీ మౌలానా ఫజ్లూర్ రహీం ముజద్దిది అధ్యక్షతన కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్ 2024 కి వ్యతిరేకంగా విజయవాద ధర్నా చౌక్ లో మహా ధర్నా నిరసన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అడ్వకేట్ సాదిక్ షేక్ మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్ ను ప్రవేశ పెట్టడం బిల్ పై జేపీసీ కమిటీ ని వేయడం కమిటీ రిపోర్ట్ రాజ్య సభ లో పాస్ అవడం మనందరికీ తెలిసిందే. కేంద్ర బిజేపి ప్రభుత్వం ఎన్డీఏ భాగస్వాములుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు బీహార్ ముఖ్య మంత్రి నితీశ్ కుమార్ చిరాగ్ పాశ్వాన్ తదితరుల మద్దతుతో బిల్ పాస్ చేసే కార్యాచరణ లో భాగం కాకూడదని ముస్లిం పర్సనల్ లా సభలో కోరడం జరిగింది. బిల్లు ని వ్యతిరేకించాలని మద్దతు ఇవ్వకుండా వారి సెక్యులర్ భావజాలాన్ని చాటాలని ముస్లిం మైనార్టీలకు అండగా నిలవాలని సాదిక్ షేక్ కోరారు. వర్ఫ్ చట్ట సవరణ బిల్ వల్ల వక్ఫ్ ఆస్తుల ఉనికికే ప్రమాదం పొంచి ఉంది. ఆస్తులను కాపాడుతామని కొత్త చట్టాల ద్వారా మభ్య పెడుతూ ఇటు కార్పొరేట్ శక్తులకు ఆస్తులను ధారాదత్తం చేయడానికి హిందుత్వ వాదులను సంతోష పర్చడానికే బిల్లు ను బలవంతంగా రుద్దడం జరుగుతుందని అడ్వకేట్ సాదిక్ అభిప్రాయం వ్యక్తపరిచారు. వక్ఫ్ బై యూజర్ ను విచ్చిన్నం చేయడం ద్వారా 50 శాతం ఆస్తులు బోర్డు కోల్పోతుంది అని ఇద్దరు ముస్లిమేతర మెంబర్ల ను వక్ఫ్ బోర్డు లో సభ్యులుగా చేర్చడం సర్వే కమిషన్ లో కలెక్టర్ లకు అపరిమిత అధికారాలు కల్పించడ లిమిటేశన్ ఆక్ట్ తదితర సవరణలు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14, 25, 26ల ధిక్కరణ క్రింద కి వస్తుంది అని సాదిక్ షేక్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో బిల్లు ను స్వీకరించేది లేదని బడ్జెట్ సెషన్ లో బిజెపి బిల్లు నీ పాస్ చేయడానికి అవలంబిస్తున్న తీరుని బట్టి నిరసనలను తీవ్రతరం చేస్తామని సాదిక్ షేక్ తెలిపారు. సూసొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి న్యాయ్ సమ్మాన్ ఎన్జీవో సంస్థ ద్వారా వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ప్రమాదాల గురించి ముస్లిం సమాజాన్ని చైతన్య పర్చడానికి అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం అని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్ పేర్కొన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు జుమ్మతుల్ విదా సమాజులో నల్ల రిబ్బన్‌లు ధరించి ఎన్నో కోట్ల మంది ముస్లిం సోదరులు వక్ఫ్ చట్ట సవరణ బిల్ వ్యతిరేకంగా నిరసన ఉద్యమంలో పాల్గొని విజయ వంతం చేశారని అలాగే రంజాన్ పండుగ పర్వ దినాన ఈద్ నమాజ్‌లో కూడా నల్ల రిబ్బన్‌లు ధరించి నిరసనలు తెల్పాలనీ సాదిక్ షేక్ పిలుపునిచ్చారు. విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగిన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మహా ధర్నా నిరసన కార్యక్రమంలో అన్ని జమాతుల పెద్దలు ముస్లిం ప్రజా సంఘాల నాయకు లు వివిధ పార్టీల వక్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని నిరసన కార్య క్రమాన్ని విజయవంతం చేశారని ప్రతి ఒక్కరికీ పేరు పేరునా సమ్మాన్ ఎన్జీవో తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో ఇలానే ఐక్యంగా పోరాటం చేసి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు దళితులు మైనారిటీల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ముందుకు రావాలని అడ్వకేట్ సాదిక్ షేక్ కోరారు.

# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు

**-రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీపై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీపై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపా యల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్‌లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తు దారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వ డం జరిగిందని తెలిపారు. 5 సంవత్స రాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్ర మే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్బల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేయాలని అన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడం తో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సత్తుపల్లి జిఎం ఆఫీస్‌కు గ్రీన్ సిగ్నల్ : సి అండ్ ఎం.డి హామీ

**సత్తుపల్లి, ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి సింగరేణి కొత్తగూడెం ఏరియా జే.వి.ఆర్ ఓసి సందర్శించి, సింగరేణి అధికారులతో కలిసి వ్యూ పాయింట్ నుండి ప్రాజెక్ట్ పనితీరును పరిశీలించిన సత్తుపల్లి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం. ఎం.డి బలరాం మాట్లాడుతూ..ఉద్యోగులు, అధికారులు సమిష్టి కృషితో చరిత్రలో ఎన్నడు లేని విధంగా సింగరేణి లో 11 ఏరియాలలో ఎక్కడా లేనివిధంగా సత్తుపల్లిలో సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు సహకరించిన ఉద్యోగులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.సత్తుపల్లిలో సింగరేణి 2005 లో 5లక్షల టన్నుల ఉత్పత్తి ప్రారంభించి ప్రస్తుతం 114 లక్షల టన్నుల ఉత్పత్తి సాధిస్తున్న ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సత్తుపల్లి ఉద్యోగుల చిరకాల కోరిక సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమం మరియు పలు సమస్యల పరిష్కారాని కొద్ది రోజులలో సత్తుపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభిస్తామని , ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యుల ఆరోగ్యం విషయమై డిస్పెన్సరీని అన్ని వసతులతో ఆధునికరిస్తామని అదేవిధంగా సత్తుపల్లిలో నిర్మించిన సింగరేణి కాలనీని ప్రత్యేకంగా నేనే సందర్శిస్తానని అన్నారు. అతి తొందరలో అన్ని సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి



సంస్థ పురోభివృద్ధికి , సంస్థ మనుగడకు ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేశారు. భవిష్యత్తులో సింగరేణి సంస్థ నిర్దేశిత లక్ష్యం అనుగుణంగా, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షలెం రాజు, జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహల్లాద్, కిష్టారం మోసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, జే.వి.ఆర్ ఓసి మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు, కిష్టారం ఓసి మేనేజర్ రామకృష్ణ, సీనియర్ పి.ఓ దేవదాస్, అధికారులు దుర్గాప్రసాదరావు, రమాకాంత్, గిడ్ల రాజు, భాస్కరరావు, అఖిల్, విక్రమ్ బాబు, గోవిందు ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు సముద్రాల సుధాకర్, నరసింహారావు, ఐఎన్‌టియుసి ప్రాతినిధ్య సంఘం నాయకులు నాగ ప్రకాష్, రామారావు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు :**
పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం. అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది అని తెలిపారు. రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే అన్నారు. ఈ పథక ఫలాలు ప్రతి అర్హత గల కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ పథకం విజయవంతంగా అమలు కావడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. అనంతరం, ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను ఆలకించి, పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



## నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై
# సీపీఎం నిరసనలు!

**సత్తుపల్లి,ఆర్సి,తెలంగాణ ముచ్చట్లు:**
తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పి ఉద్యమాలపై గత ప్రభుత్వ పద్ధతినే కొనసాగిస్తుందని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వేయటాన్ని నిరసిస్తూ గత కొన్ని రోజులుగా యూనివర్సిటీ విద్యార్థులు పోరాటం సాగిస్తున్నారని పోరాటానికి నాయకత్వం వహించిన విద్యార్థిని విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని ఈ పోరాటానికి మద్దతుగా సిపిఎం పార్టీ నిలిచింది పోరాడుతుందని అన్నారు. అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలని యూనివర్సిటీ భూములను కాపాడాలని కోరుతూ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకులను అరెస్టు చేయటం అప్రజాస్వామిక చర్య అని అన్నారు.దీనికి నిరసనగా సత్తుపల్లి డివిజన్ లోని ది 02-04-2025 బుదవారం అన్ని మండల కేంద్రాల్లో గ్రామాల్లో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో తెలంగాణ ప్రజలు అందరూ తమ పిల్లల చదువుల కోసం భవిష్యత్తు తరాల విద్యార్థుల ప్రయోజనాలను కాపాడుకోవడానికి నిరసనల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అయినాల రామలింగేశ్వర రావు, డివిజన్ కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు,శీలం పకీరమ్మ తల్లాడ మండల కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలకు..
# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి ఆహ్వానం



**- ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు ఆహ్వాన పత్రం అందజేత**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా.. పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జీళ్ళ చెరువులో ఈనెల 3వ తేదీ నుంచి నిర్వహించనున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలకు.. విచ్చేయాల్సిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో.. నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆహ్వాన పత్రం అందజేశారు. ఎంపీ .. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉండడంతో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి దృష్టికి.. ఈ విషయాన్ని తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో.. టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పాపా నాయక్, పొంగులేటి యువసేన కమిటీ, కబడ్డీ పోటీల నిర్వాహకులు పాల్గొన్నారు.





## అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం
# పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**-రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.మంగళవారం మధిర మండలం దెందుకూరు గ్రామంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత దరఖాస్తు దారులతో అదనపు కలెక్టర్ ఇంటారాక్ట్ అవుతూ, రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు పెంచిందని, అర్హులైన నిరుద్యోగ యువత పూర్తిస్థాయిలో దరఖాస్తు చేసుకొని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తు దారుని పేరు లేని పక్షంలో గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణిత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఎస్సి కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీని జిల్లాలో ఏర్పాటు చేయాలి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించు మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ ఏర్పాటు చేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలని వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవ డిమాండ్ చేశారు.వనపర్తి జిల్లాలో జిల్లా కలెక్టర్ షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి శాఖ అధికారికి వనపర్తి జిల్లాలో ఉండబడిన అంబేద్కర్ ,బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం పనిచేస్తున్న దళిత సంఘాలకు ప్రజాసంఘాలకు ప్రజల కోసం నిత్యం ఆత్మగౌరవం హక్కులకు కోసం శ్రమిస్తున్న దళిత విద్యార్థిమహిళా సంఘాలకు తక్షణమే పిలిపించి కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఉత్సవాల కమిటీ ఎన్నుకోవాలి కొమ్ము చెన్న కేశవులు మాదిగ డిమాండ్ చేయడం జరిగింది.బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాలను వనపర్తి జిల్లాలో ఏ ఒక్క సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించలేదు కనుక ఈ సంవత్సరం ఉత్సవాల సందర్భంగా



నైనా మహనీయుల త్యాగాలను కొనియాడుతూ.. కళా రూపాలకు సంబంధించిన ప్రోగ్రాం పెట్టి బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను నాటక రూపంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్‌కి వనపర్తి జిల్లా జిల్లా మెజి స్ట్రేట్ కలెక్టర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అది.కారులు స్థానిక ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలలో ఈ ఉత్సవ కార్యక్రమాలు దళిత సంఘాలకు కార్యక్రమాలు బాధ్యత లు అప్పగించి చాలా ఘనంగా నిర్వహిస్తున్నారు. కానీ వనపర్తి జిల్లాలో మొక్కుబడిగానే జరుగుతున్నవి బాబు జగ్జీవన్ రావ్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మహా త్మ జ్యోతిరావు పూలే మహనీయుల ఉత్సవాలు కనుక ఇక్కడ నుండైనా ఘనంగా ఉత్సవాలు జరపాలని డిమాండ్ చేస్తున్నాము.

# జేవిఆర్ ఓసి ఉద్యోగులకు అభినందనలు

**సత్తుపల్లి,ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి సింగరేణి జేవిఆర్‌ఓసి సింగరేణిలో అత్యధికంగా ఉత్పత్తి సాధించిన ఉద్యోగులను అభినందిస్తూ యాజమాన్యం జే.వి.ఆర్ ఓసి ప్రాంగణంలో అభినందన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి యూనియన్ ప్రతినిధులుగా బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్, ఫిట్ సెక్రటరీ రామారావు మాట్లాడుతూ.. సింగరేణిలోనే అత్యధికంగా సమిష్టి కృషితో ఉత్పత్తి సాధించిన అధికారులకు , ఉద్యోగులకు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ ప్రసాద్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. యాజమాన్యం సత్తుపల్లి ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహల్లాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, జే.వి.ఆర్





ఓసి మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు, మేనేజర్ ( ఆపరేషన్స్ ) దుర్గా ప్రసాద్, సీనియర్ పిఓ దేవదాస్, అధికారులు , రమాకాంత్, గిడ్ల రాజు, భాస్కరరావు, అఖిల్, విక్రమ్ బాబు, గోవింద్, యూనియన్ ప్రతినిధులు, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# నరేగా క్రిందకు వ్యవసాయం..!

**రంగారెడ్డి, ఏప్రిల్ 1, (న్యూస్ పల్స్)**
సాంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద కొత్త ఆశలు చిగురింపజేస్తోంది. ఈ పథకం కింద మునగ, కొబ్బరితో పాటు మామిడి, జామ, సీతాఫలం, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, సపోటా, డ్రాగన్ ఫ్రూట్ లాంటి పండ్ల తోటలకు ప్రోత్సాహం అందిస్తోంది. ఇందుకోసం 50 నుంచి 60 శాతం సబ్సిడీ కూడా వర్తింప జేస్తోంది. చేవెళ్ల మండలంలో ఈ అవకాశాన్ని వినియోగించుకున్న పలువురు రైతులు.. గత ఆర్థిక సంవత్సరంలో 14 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ పంటలు సాగు చేశారు. ప్రభుత్వం చిన్న, సన్న కారు రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ...రైతుల అవసరం మేరకు ఎకరాను 2 నుంచి 6 యూనిట్లుగా విభజించి సబ్సిడీ అందిస్తోంది. రైతులు పామెన, గుండాల, లక్ష్మిగూ డలో 7 యూనిట్లు, మల్లారెడ్డిగూడలో 1, పల్గుట్టలో 6, అల్లవాడలో 2, గొల్లపల్లిలో 2, కౌకుంట్లలో 3 .. మొత్తం 24 యూనిట్లుగా డ్రాగన్ ఫ్రూట్ పంటను సాగు చేశారు.

**ఎకరాకు రూ.10 లక్షలు ఖర్చు**
డ్రాగన్ ఫ్రూట్ సాగులో భాగంగా ఎకరాకు 18 వేల నుంచి 20 వేల మొక్కలు నాటుతారు. మొక్కలు, సిమెంట్ ఫోల్స్, రింగులు, ఎరువులకు కలిపి రూ. 10 లక్షల వరకు ఖర్చు అవుతోంది. అయితే ప్రభుత్వం 5, 10, 20 గుంటలకు కూడా సబ్సిడీ అందిస్తుండడంతో రైతులు ముందుకు వస్తున్నారు. ఈ పంటకు నీటి అవసరం తక్కువ (బిందు సేద్యం వాడుతారు) కావ డం, మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉండటం వారికి కలిసి వస్తోంది. మార్కెట్లో కిలో రూ. 150 నుంచి రూ. 200 వరకు పలు కుతున్న ఈ పంట.. ఒకసారి (పంట వేసిన రెండేళ్లకు) దిగుబడి మొదలయ్యాక 15 నుంచి 20 ఏండ్ల వరకు కొనసాగుతుంది. అంతేకాదు పెస్టిసైడ్స్ వాడకం కూడా పెద్దగా ఉండదు.. 2 నెలలకు ఒకసారి, పంట చేతికొచ్చే సమయంలో మరోసారి మాత్రమే పిచికారీ చేస్తారు. సిమెంట్ ఫోల్స్ పై సాగు కావడంతో కలుపు సమస్య కూడా పెద్దగా ఉండదు.చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామానికి చెందిన సామ మల్లారెడ్డి డ్రాగన్ ఫ్రూట్ సాగులో ఆదర్శంగా నిలుస్తున్నాడు. రెండేళ్ల కింద సొంతంగా పెట్టుబడి పెట్టి ఎకరాలో డ్రాగన్ ఫ్రూట్ వేశాడు. ఎకరాకు రూ.10 లక్షల పెట్టుబడి పెట్టగా... దిగుబడి వచ్చిన తొలి యేడాదే 18 టన్నుల దిగుబడి రాగా.. రూ. 13 లక్షల అమ్మకాలు చేశాడు. అంటే ఒక్క పంటలోనే పెట్టుబడి వచ్చేసిం ది గతేడు ఈజీఎస్ కింద మరో రెండెకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ వేశాడు. ఈ పంటతో పాటు మ్యాంగో స్టీన్, మెకడా మియా, ఆవకాడో లాంటి విదేశీ ఫలాలు కూడా సాగు చేస్తుండడం విశేషం. తాను హైదరాబాద్లోని బాటసింగారం ఫ్రూట్ మార్కెట్లో ఫలాలు విక్రయిస్తున్నానని, సీజన్ను బట్టి ధర పలుకుతుందని చెబుతున్నాడు. తెలిసిన వ్యాపారులు నేరుగా తన వద్దకేపండ్లను కొంటారని వెల్లడించాడు. డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ప్రభుత్వం ఈజీఎస్ కింద సబ్సిడీ అందిస్తోంది. గత ఏడాది పలువురు రైతులు సబ్సిడీ వినియోగించుకొని 14 ఎకరాల్లో పంటను సాగు చేశారు. ఈ సారి మరింత మంది ముందుకొస్తే.. తప్పకుండా ప్రోత్సాహం అందిస్తాం.

## స్వగ్రామానికి మావోయిస్టు
# రేణుక మృతదేహం

మొదటిపేజీ తరువాయి
ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడుపై అలిపిరి వద్ద జరిగిన బాంబు పేలుళ్ల ఘటనలో రేణుక ఉంది. రేణుక మరణ వార్త విన్న గ్రామవాసులు కంటతడి పెట్టి, ఆమెతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఆమె మృతదేహాన్ని స్వగ్రామం కడవెండికి తీసుకురావడానికి సోదరులు, బంధువులు చత్తీస్గఢ్‌కి వెళ్లారు. బుధవారం అంత్యక్రియలు జరగనున్నాయి. దీంతో దేవరుప్పుల పోలీసులు కూడా అప్రమత్తం అయ్యారు.

## 2026 నాటికి పూర్తిగా
# అంతం చేస్తాం?

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రంలో కొనసాగుతు న్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు సదరు వర్గాలను ఊటంకిస్తూ పీటీఐ నివేదించింది.

# చోరీ నిందుతుడు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు



**-ఇన్స్‌పెక్టర్ ఉదయ్ కుమార్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జల్సాలకు అలవాటుపడి ఇంటి దొంగతనాలు, బైక్ దొంగతనాలు చేస్తూ నేరాల బాట పట్టిన భద్రాచలం ప్రాంతానికి చెందిన అలవాటు పడిన నిందుతుడు కోడి శేఖర్ఏ జంపన్న ను ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిట్లు ఇన్స్‌పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంచాక్షరీ కాలనీ, వెలుగుమట్ల ప్రాంతంలో నిందుతుడు వున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. విచారణలో నగరంలోని ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్, ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ల పరిధిలో మరో నిందుతుడితో కలసి తొమ్మిది దొంగతనాలు పాల్పడినట్లు నిందుతుడు తెలిపినట్లు వివరించారు. నిందుతుడు నుంచి 10 గ్రాముల బంగారు ఆభరణం, 04 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో నిందుతుడు పరారీ వున్నట్లు తెలిపారు. నిందుతుడిని పట్టుకోవడం కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుల్ హరి కృష్ణ, బోరయ్య లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టౌన్ ఏసీపీ రమణమూర్తి అభినందించారు.

# పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం...





**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హన్మకొండ 5వ డివిజన్ రెడ్డి కాలని 57వ డివిజన్ గోకుల్ నగర్ లో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేసారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయం జరుగుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్య క్రమం అందుబాటులోకి తెచ్చారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ. 40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ రోజు మనం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు.దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. సీఎం రేవంత్ రెడ్డి . కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని.. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, కాజీపేట తహసిల్దారు భావ్సింగ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అద్యక్షుడు రమేష్, పాల్గొన్నారు.



## కార్యకర్తలే నా భలం బలగం

**మొగుళ్ళపల్లి , తెలంగాణ ముచ్చట్లు :**
మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు బండారి కొమురయ్యను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం రోజున అభినందిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. కార్యకర్తలు నా బలం బలగమని మొగుళ్ళ పల్లికి చెందిన బండారి కొమరన్న గత 15 సంవత్సరాలుగా నా వెంటే ఉంటూ నిజమైన విశ్వాసం విధేయతతో పార్టీలో పనిచేస్తూ తన మృదు స్వభావంతో. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తు మంచి వ్యక్తిత్వం కల కార్యకర్త బండారి కొమరన్న అని ఎమ్మెల్యే బండారి కొమురయ్యను భుజం తట్టి అభినందించారు ప్రతి కార్యకర్త విజయంలో నన్ను ముం దుంచి నా వెనకాలే ఉంటూ నాకోసం పార్టీ కోసం విధేయులుగా పనిచే స్తున్న కార్యకర్తలను ఎన్నడూ మర్చిపోనని కార్యకర్తలందరూ పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి సమిష్టిగా పని చేయాలని సూచించారు.

## జిల్లాలో లాంఛనంగా ప్రారంభమైన
# సన్న బియ్యం పంపిణీ

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లాలో మంగళవారం లాంఛనంగా ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి రేషన్ కార్డుదారు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 12మండలాల్లో సుమారుగా 200 పైచిలుకు రేషన్ దుకాణాల ద్వారా 2881 క్వింటాల సన్న బియ్యం పంపిణీ జరిగిందని, ఈ బియ్యం పంపిణీ ఈ నెల 5వ తేదీ వరకూ జరుగుతుందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య తెలిపారు. హనుమకొండ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకం గురించి ఎమ్మెల్యేలు ప్రసంగించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 5వ డివిజన్ రెడ్డి కాలనీ, 57వ డివిజన్ గోకుల్ నగర్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండల కేంద్రాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలతో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్న బియ్యం

**మొగుళ్ళపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్న బియ్యం అందిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పు న సన్నబియ్యంను అందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంవత్సరంన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఎమ్మెల్యే అన్నారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. అనంతరం మండలంలోని సిఎం రిలీఫ్ ఫండ్ 63 మంది లబ్దిదారులకు రూ.17,63,500/చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఆసుపత్రిలో వైద్యము చేయించుకొని డబ్బు లేక అవస్థలు పడుతున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే వెంట పలువురు మండల కాంగ్రెస్ నేతలు, అధికారులు ఉన్నారు.



## 32 కిలోల ఎండు
# గంజాయి పట్టివేత

**వర్ధన్నపేట, తెలంగాణ ముచ్చట్లు :**
అక్రమంగా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను వర్ధన్నపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటలకు ఒక నమ్మదగిన సమాచారం మేరకు వర్ధన్నపేట పోలీసులు వర్ధన్నపేట బస్టాండ్ పక్కనగల భారతీయ స్టేట్ బ్యాంకు ముందు ఇద్దరు గంజాయి రవాణా చేస్తున్న నేరస్తులైన సామ్సంగ్ దళ బెహరా తండ్రి ఇసాక్ దళ బెహరా( 33) కులం:ఆదివాసి, వృత్తి:వ్యవసాయం నివాసం జ్యోతి నగర్,సురడ, గంజాం జిల్లా,ఒడిస్సా రాష్టం,మార్తో రహేతో భర్త గిరిజన్ (40) కులం:ఆదివాసి,వృత్తి :వ్యవసాయం నివాసం జ్యోతినగర్,సురడ,గంజాం జిల్లా, ఒడిస్సా రాష్టం అను ఇద్దరూ వారికి తెలిసిన గంజాయి వ్యాపారం చేస్తున్న సయోని అనే మహిళ ద్వారా గంజాయి రవాణా చేయుటకు ఒప్పందం చేసుకొని ఆమె ఇచ్చిన గంజాయిని తీసుకొని ఒడిస్సా రాష్టంలోని చత్రపూర్ వద్ద ఈనెల 28 రోజున రాత్రి 8:00 గంటలకు పూరి టు తిరుపతి వెళ్ళు రైలు ఎక్కి ఈనెల 29 రోజున మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ వద్ద ట్రైన్ దిగి మరల 4:00 గంటలకు విజయవాడ నుండి అహ్మదాబాద్ వెళ్ళు నవజీవన్ ఎక్స్ప్రెస్ ఎక్కి సూరత్ వెళ్ళుచుండగా అందాజ రాత్రి 8:00 గంటలకు వరంగల్ రైల్వే స్టేషను కు చేరుకొనగా అచట పోలీసులు బోగీలు చెక్ చేయుచున్నది చూసి నేరస్తులు ఇద్దరి వద్ద గల గంజాయి ఉన్న బ్యాగులను తీసుకొని ట్రైన్ దిగి వెనుక ద్వారం గుండా బయటకు వెళ్లి పక్కనే గల బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రోజు రాత్రి ఉండి తెల్లవారి 30తేదీన ఉదయం10:00 గంటలకు అలా సూరత్ వెళుటకు వరంగల్ రైల్వే స్టేషన్‌కి వెళ్లగా ఇక్కడ పోలీసులు కనపడక మరల తిరిగి బస్టాండ్‌కి వచ్చి ఆరోజు మొత్తం అక్కడే ఉండి తేదీ 31 రోజున ఒక ఆటో ఎక్కి కొంత దూరం వెళ్లి ఎవరూ లేని ప్రదేశంలో ఆటో దిగి రోజు మొత్తం అక్కడే ఉండి తేదీ 1.04.2025 రోజున తిరిగి సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ దారి కొరకు మెయిన్ రోడ్డుకి రాగా వారు దగ్గర్లోనే వర్ధన్నపేట బస్టాండ్ ఉన్నదని చెప్పగా మేము బస్టాండ్ పక్కన గల ఎస్బిఐ బ్యాంకు ముందు బస్సు కోసం, ఎదురుచూస్తుండగా మేము వెళ్లి పట్టుకున్నామని వారి వద్ద 32.750 కేజీల రెండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని విలువ అందాజ 16,37,500 ఉంటుందని ఇద్దరు నేరస్థులను రిమాండ్‌కు తరలించిన ట్లు తెలిపారు.ఈ సమావేశంలో సీఐ శ్రీనివాస్ రావు,ఎస్ఐ మెరుగు రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో మారాలకు చోటు ఇవ్వాలి



**మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ ముచ్చట్లు :**
మాల మహానాడు అఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కేంద్రంలోని మహేంద్రహిల్స్‌లో జిల్లా అధ్యక్షుడు బిల్లా నరహరి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి హాజరై తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ లో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు మాలలకు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం గొంతు కోసింది అన్నారు ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ బిల్లు రాజ్యాంగానికి విరుద్ధంగా అసెంబ్లీలో పాస్ చేసి మాలలకు ద్రోహం చేసిందని మండిపడ్డారు ఓటు రాజకీయాలు చేసి మాలలపై కుట్రపన్నారని అన్నారు ఎస్సీ వర్గీకరణ తప్పుల తడకగా చేసినందుకు కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకుంటదని అన్నారు భవిష్యత్తులో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని అన్నారు తప్పులతడక ఎస్సీ వర్గీకరణను తిరిగి కోర్టు ద్వారా రద్దు చేపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి లింగన్న సాదు పరమేష్ సీనియర్ నాయకులు వేద పాల్గొన్నారు

## బెట్టింగ్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**- బెట్టింగ్, గేమింగ్‌కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.**
**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా,తెలంగాణ ముచ్చట్లు :**
యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐపిఎల్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చున్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్‌లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు.ఐపిఎల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు.ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల నిర్వహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్‌లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ, ఎస్పీ గారు సూచించారు. బెట్టింగ్ యాప్‌ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరా లు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## పర్వతగిరి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన
# ఈస్ట్ జోన్ డీసీపీ

**పర్వతగిరి,తెలంగాణ ముచ్చట్లు :**
ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మంగళవారం పర్వతగిరి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.సాయంత్రం సమయాలలో గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని,రాత్రి వేళలో రౌడీషీటర్‌పై నిఘా ఉంచాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు ఏమైనా ఉన్నా తనని నేరుగాగా కలవచ్చని తెలిపారు.



# జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని బీజేపీకి దేశాన్ని పాలించే నైతిక అర్హత లేదు**
**జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ సభలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీకి 8 మంది ఎంపీలు ఉన్నారని వారి వల్ల మన రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదని, వారు కేవలం ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం హనువ ుకొండ హంటర్ రోడ్డులోని కోడెం కన్వెన్షన్ హాల్‌లో ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సన్నాహక సమా వేశాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భార త దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన నాడు బీజేపీ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి అమిత్ షా నిండు పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానపరిచిండని ఆరోపించారు. ఓటు హక్కు ద్వారా సమానత్వాన్ని కల్పించిన అంబేద్కర్ మాకు దేవుడేనని స్పష్టం చేశారు. అంబేద్కర్‌పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు ఆపాలన్నారు. జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వా మ్యంపై ఏ మాత్రం నమ్మకం లేని బీజేపీకి దేశాన్ని పరిపాలించే నైతిక అర్హత లేదని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మండల,గ్రామ నాయకులు జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఈ ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లి ప్రజల ను చైతన్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, జిల్లా నాయకులు డాక్టర్ పులి అనిల్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షు లు పిన్నింటి అనిల్ రావు,ఐనవోలు, పర్వతగిరి, వర్ధన్నపేట, హసన్‌పర్తి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎద్దు సత్య నారాయణ, పోరెడ్డి మహేందర్ రెడ్డి, కార్పొరే టర్లు,నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల,గ్రామ వివిధ అనుబంధ నాయకులు, పాల్గొన్నారు.



# పేదలకు ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణీ

- సన్నబియ్యం పంపిణీ చేసిన తొలి రాష్ట్రంగా నిలవనున్న తెలంగాణ
- నిరుపేదల మోములో ఆనందం నింపిన సీఎం రేవంత్ రెడ్డి
- సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

**పర్వతగిరి, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండుగ కానుకగా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. మంగళ వారం పర్వతగిరి మండల కేంద్రంతోపాటు సోమారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఆయన కల్పించిన అవకాశంతో సన్నబియ్యం పంపిణీ పతకాన్ని తను ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పేదలకు రోటి, కపుడా, ఔర్ మఖాన్ అనేది ఇందిరాగాంధీ నినాదం,అదే కాంగ్రెస్ పార్టీ విధానమని,ప్రతి పేద కుటుంబం ఆకలి తీర్చేందుకే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవనుందని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన వారు వాటిని తినలేక మధ్య దళారులకు అమ్ముకోవడం వలన మధ్య దళారులు వాటిని మిల్లర్లకు అమ్మడం వలన మిల్లర్లు వాటిని రీసైకిలింగ్ చేసి సన్న బియ్యం రూపేనా మార్కెట్లోకి తీసుకువచ్చి ప్రజలకు అమ్మడం వలన ప్రజలు వాటిని కొనుగోలు చేసి మోసపోతు,నష్టపోతున్నారు అని తద్వారా సోనియా గాంధీ తీసుకువచ్చిన ఆహార భద్రత చట్టం యొక్క ఉద్దేశ్యం నెరవేరడం లేదని ఆలోచన చేసిన రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉగాది కానుకగా ప్రజా పంపిణీ చౌక ధరల దుకాణాల ద్వారా మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ఒక విప్లవవాత్మకమైన మార్పు సన్న బియ్యం పంపిణీ. రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంతో రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదల ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. రెండు రోజుల కింద ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పేదలకు ఉగాది పండుగ కానుకగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. అయితే మంగళవారం నుండి రాష్ట్రమంతటా దారిద్ర్య రేఖకు దిగిన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ అవుతుందని తెలిపారు. రాష్ట్ర జనా భాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కానుడటం గొప్ప విశేషమని తెలిపారు. ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని చౌక ధరల దుకాణాల ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి నెల నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పేదలకు ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో తమ నాయకురాలు సోనియా గాంధీ 2013లో ఆహారభద్రత చట్టం తీసుకురావడం జరిగిందని,నాటి ఆహార భద్రత చట్టానికి సార్ధకత నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం ద్వారా సోనియా గాంధీ ఆహారభద్రత చట్టం యొక్క ఉద్దేశ్యం నేటితో నెరవేరుతుంది అని తెలిపారు. ఇందిరాగాంధీ నినాదం పేదలకు రోటి, కపుడా ఔర్ మకాన్ అందించాలని సంకల్పించి పేదలకు ఉండడానికి గూడు,తినడానికి కూడు ప్రభుత్వాలే అందించాలని చెప్పిన మాటకు కట్టుబడిన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చాలి,పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించు కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం సన్నబియ్యం పంపిణీ



**వర్ధన్నపేట,తెలంగాణ ముచ్చట్లు :**
గతంలో ఏ ప్రభుత్వాలు పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలన్న ఆలోచన చేయలేదని,నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచన,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని ప్రతి పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామని భవిష్యత్తులో ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగ రాజు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పథకాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని, ఉగాది, రంజాన్ పండుగల శుభ సందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని,రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తు అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు తెలిపారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు,దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామన్నారు. దేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిందని,ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది,రైతుల శ్రమ ఎక్కడికీ పోదు,ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశాం,మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించాం,రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచిన గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారు. రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది, సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్, నాయకులు మహమ్మద్ చోటే,పోశాల వెంకన్న గౌడ్,కృష్ణారెడ్డి,అధికారులు,పాల్గొన్నారు.

# అధ్యాపకులతో ఆత్మీయ సమావేశం



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
ఇంటర్ మీడియట్ జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రం లాల్ బహదూర్ కళాశాల వరంగల్ జిల్లాలో చరిత్ర సబ్జెక్టు జవాబు పత్రాల మూల్యాంకనం అయిపోయిన సందర్భంగా చరిత్ర పరిరక్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు మట్టెపల్లి మహేందర్ మంగళవారం చరిత్ర అధ్యాపకులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోయగురి మల్లేష్ చంద్ర గారు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కోయగూరి మల్లేష్ చంద్రచరిత్ర అధ్యాపకులతో మాట్లాడుతు ఇంటర్మీడియట్ విద్యా విధానంలో ముఖ్యంగా ఆర్ట్స్ విభాగంలో HEC గ్రూప్ యొక్క ప్రాధాన్యత రోజు- రోజుకు తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మానవీయ శాస్త్రాల నిర్లక్ష్యం దేశ ప్రగతికి ప్రమాదకరమని సూచించారు. చరిత్ర అధ్యయనం ప్రతి విద్యా ర్థికి తప్పనిసరి అవసరమని మన దేశ చరిత్ర, సంస్కృతి, ఆచార సాంప్రదాయాలను, కట్టుబాట్లను తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీజీ, సుభాష్ చంద్రబోస్,అంబేద్కర్, భగత్ సింగ్ ల వంటి మహనీయుల జీవితాలను తెలుసుకోవడం వలన పౌరులలో దేశభక్తి, సేవాగుణం, మానవీయ విలువలు, నైతికత అలవడు తొందని తెలిపారు. దీనివలన ప్రతి పౌరుడు కూడా దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవు తారని తెలిపారు. సామాజిక శాస్త్రాలకు తల్లి లాంటిది అని పిలువబడిన చరిత్ర ప్రాధా న్యతను కోల్పోవడం చాలా బాధాకరం అన్నాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కోసం నిర్వహించే ప్రతి పోటీ పరీక్షలలో గ్రూప్ I&II&III&IV, కానిస్టేబుల్ ఎస్సై పరీక్షలలో కూడా చరిత్రకు అత్యంత ప్రాధాన్యత ఉందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోర్సుల మార్పులలో భాగంగా సైన్స్ విభాగం లో ఎంపీసీ, బైపీసీలను కలిపి ఎం బైపీసీగా ఏర్పాటు చేయాలని ఆలోచన రావడం చాలా సంతోషకరమని తెలిపారు. అదేవిధంగా ఆర్ట్స్ విభాగంలో కూడా హెచ్ఇసి, సిఇసి గ్రూపులను కలిపి హెచ్సిఈసిగా గ్రూపుగా ప్రవేశ పెట్టడం వలన చరిత్ర ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలలో మరియు కామర్స్ ద్వారా ప్రైవేటు ఉద్యోగాలలో రెండు విధాలుగా విద్యార్థులు ఉపాధి పొందే అవకాశం ఉంటుందని, విద్యార్థులకు అధిక ప్రయోజనం కలుగు తుందని తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా చరిత్ర పరిరక్షణ సమితి అధ్యక్షులు మట్టెపల్లి మహేందర్ గారు మాట్లాడుతూ 1976 సంవత్సరం నుండి ఇంటర్ విద్యలో ప్రవేశపెట్టిన సంప్రదాయక గ్రూపులే ఇప్పటికి కొనసాగుతున్నాయని, మారుతున్న పరిస్థితులకు,ఆధునిక అవసరాలకు అనుగుణంగా కోర్సులను మార్చాలన్నారు. హెచ్ఈసి సిఈసి గ్రూపులను కలిపి హెచ్ సిఈసి నూతన కోర్సుగా మార్చడం వలన విద్యార్థులకు అధిక ప్రయోజనం కలుగు తుందని, ఈ గ్రూపును ప్రవేశపెట్టాలని ప్రభు త్వాన్ని విజ్ఞప్తి చేశారు. సమావేశం అనంతరం వరంగల్ జిల్లా డీఈఓ శ్రీధర్ సుమన్‌కి హెచ్సిఈసి గ్రూప్‌ను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి విన్నవించాలని, విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ACO Gene ral -II చరిత్ర అధ్యాపకురాలు విజయ నిర్మల, కరుణశ్రీ, కవిరాజు, సాధిక్ అలీ, కృష్ణ, గిరి, రాజు, రజిత, సంధ్యారాణి, పాల్గొన్నారు.

# పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ

**వర్ధన్నపేట, తెలంగాణ ముచ్చట్లు :**
వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు,టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఎల్ఏ నాగరాజు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఆయన కల్పించిన అవకాశంతో సన్నబియ్యం పంపిణీ పతకాన్ని తను ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పేదలకు రోటి, కపుడా, ఔర్ మఖాన్ అనేది ఇందిరాగాంధీ నినాదం,అదే కాంగ్రెస్ పార్టీ విధానమని,ప్రతి పేద కుటుంబం ఆకలి తీర్చేందుకే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవనుందని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన వారు వాటిని తినలేక మధ్య దళారులకు అమ్ముకోవడం వలన మధ్య దళారు లు వాటిని మిల్లర్లకు అమ్మడం వలన మిల్లర్లు వాటిని రీసైకి లింగ్ చేసి సన్న బియ్యం రూపేనా మార్కెట్లోకి తీసుకువచ్చి ప్రజల కు అమ్మడం వలన ప్రజలు వాటిని కొనుగోలు చేసి మోసపోతు,నష్టపోతున్నారు అని తద్వారా సోనియా గాంధీ తీసుకువచ్చిన ఆహార భద్రత చట్టం యొక్క ఉద్దేశ్యం నెరవేరడం లేదని ఆలోచన చేసిన రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉగాది కానుకగా ప్రజా పంపిణీ చౌక ధరల దుకాణాల ద్వారా మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ఒక విప్లవవాత్మకమైన మార్పు సన్న బియ్యం పంపిణీ. రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంతో రాష్ట్రం లోని దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదల ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. రెండు రోజుల కింద ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేదలకు ఉగాది పండుగ కానుకగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. అయితే మంగళవారం నుండి రాష్ట్రమంతటా దారిద్ర్య రేఖకు దిగిన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ అవుతుందని తెలిపారు .రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కానుడటం గొప్ప విశేషమని తెలిపారు. ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని చౌక ధరల దుకాణాల ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి నెల నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పేదలకు ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో తమ నాయకురాలు సోనియా గాంధీ 2013 లో ఆహారభద్రత చట్టం తీసుకురావడం జరిగిందని,నాటి ఆహారభద్రత చట్టానికి సార్థకత నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం ద్వారా సోనియా గాంధీ ఆహారభద్రత చట్టం యొక్క ఉద్దేశ్యం నేటితో నెరవేరుతుంది అని తెలిపారు.



ఇందిరాగాంధీ నినాదం పేదలకు రోటి,కపుడా ఔర్ మకాన్ అందించాలని సంకల్పించి పేదలకు ఉండడానికి గూడు,తినడానికి కూడు ప్రభుత్వాలే అందించాలని చెప్పిన మాటకు కట్టుబడిన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చాలి,పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు. పంతిని గ్రామ పార్టీ అధ్యక్షుడు మాడురి మల్లేశం సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్, చిర్ర శ్రీనివాస్, బండి మహేందర్, బరిగేల స్వామి, చిర్ర శ్రీధర్, సమ్మెట రాజు,కంకర శ్రీను, బండి రమేష్, దంసాని రాము,గుర్రపు రాము, మహేందర్,పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం వద్దు...రాచరికమే ముద్దు..?



**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**
ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్‌లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఖత్మాండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకుపైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటు దారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996 నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటినుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజలనుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.దీని తర్వాత దేశంలో ఆందోళనలు హిం సాత్మకంగా మారాయి. తాజాగా శుక్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారులు దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజ కుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకున్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రోల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాల ంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వం లో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరిం చారు. 2008లో పుష్పకుమార్ దహాల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటు దారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరిక వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి. పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్ని హిత సంబంధాలను కలిగి ఉండేవారు. అయితే మావోయిస్టులు తిరుగుబాటు చేయడం మొదలై నప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటి వరకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడం తో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా?

## ఎక్స్‌ను అమ్మేసిన మస్క్..

**న్యూయార్క్, తెలంగాణ ముచ్చట్లు :**
ఎలాన్ మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌ను అమ్మేశారు. తను ఇటీవలే స్థాపించిన కృతిమమేధ అంకుర సంస్థ ఎక్స్ ఏఐకి 33 బిలియన్ అమెరికన్ డాలర్ల(రూ. 2.80 లక్షల కోట్లు)కు విక్రయించినట్లు పేర్కొన్నారు. 2022లో ట్విట్టర్‌ను కొనుగోలు చేసి.. దానిని ఎక్స్‌గా పేరు మార్చారు.అప్పుడు 44 బిలియన్ అమెరికన్ డాలర్లకు కొనుగోలు చేయగా.. ఇప్పుడు 33 బిలియన్ అమెరికన్ డాలర్లకు అమ్మేశారు. ఎక్స్‌ను కూడా సొంతం చేసుకోవడంతో ఎక్స్‌ఏఐ తాజా విలువ 80 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుందని మస్క్ ప్రకటించారు. ఈ అమ్మకం మొత్తం స్టాక్స్ రూపంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఎక్స్ విలువ 33 బిలియన్ అమెరికన్ డాలర్లు (45 బిలియన్ అమెరికన్ డాలర్లు+12 బిలియన్ అమెరికన్ డాలర్ల అప్పులు)గా అంచనా వేసినట్లు తెలిపారు. ఎక్స్ ప్లాట్‌ఫాంకు ప్రపంచవ్యాప్తంగా 600 మిలియన్ల యాక్టివ్ యూజర్లు ఉన్నారని ఆయన వెల్లడించారు. 'ఎక్స్ ఏఐ, ఎక్స్‌ల భవిష్యత్ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంది.ఈ రోజు మేము అధికారికంగా డేటా, మోడల్స్, కంప్యూట్, డిస్ట్రిబ్యూషన్, ప్రతిభను అనుసంధానం చేసేందుకు ముందుడుగు వేస్తున్నాం. ఇది ప్రపంచాన్ని ప్రతిబింబించడమే కాకుండా మానవ పురోగతిని మరింత వేగవంతం చేసేలా సమర్థవం తమైన వేదికను నిర్మించేందుకు మాకు వీలు కల్పిస్తుంది' అని మస్క్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రెండేండ్ల కింద స్థాపించిన కృతిమమేధ అంకుర సంస్థ ఎక్స్ ఏఐ శరవేగంగా దూసుకుపోతోందని మస్క్ అభిప్రాయ పడ్డారు. 'కొద్ది కాలంలోనే ప్రపంచంలో ఎంతో సామర్థ్యం ఉన్న కంపెనీల జాబితాలోకి ఎక్స్ ఏఐ చేరింది. ఈ రెండింటి కలయిక వల్ల యూజర్లు మరింత మెరుగైన అనుభవం పొందనున్నారు.' అని వివరించారు. ఎక్స్‌ఏఐ 2025 ఫిబ్రవరిలో ఏఐ చాట్‌బాట్ గ్రోక్ 3ని విడుదల చేసింది. చాట్‌జీపీటీ, డీప్ సీక్ వంటి రకరకాల ఏఐ టూల్స్‌కు ఇది పోటీనిస్తుందని అంతా భావిస్తున్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ పెట్టడం హర్షనీయం.

**కమాన్‌పూర్,తెలంగాణ ముచ్చట్లు :**
కమాన్ పూర్ మండల కేంద్రంలో వాలీబాల్ టోర్నమెంట్ పెట్టడం హర్షనీయమని మాజీ ఎంపీపీ వాలీబాల్ మాజి ఆటగాడు మల్యాల రామ్ చంద్ర గౌడ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పి విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రాత్రి సుభాష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమ తులను అందజేశారు. గత రెండు రోజులుగా కొనసాగిన ఇందులో సుమారు పది జట్లు పాల్గొన్నాయి. ఇందులో ఫైనల్‌లో పాలకుర్తి మండలంలోని భామల నాయక్ తండ జట్టు గెలుపొందగా రన్నరప్ గా కమాన్ పూర్ మండలంలోని పేరాపల్లి జట్టు నిలిచింది. వీరికి బహుమతి ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. గెలిచిన జట్టుకు మాజీ ఎంపీపీ పోలేటి మారుతి 5000 రూపాయలను అలాగే రన్నర్ ఆఫ్ జట్టుకు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు రంగ్ సత్యం గౌడ్ 3000 రూపాయలను అందజేశారు.సెమీ ఫైనల్‌లో ఓడిపోయిన రెండు జట్లకు 2000 రూపాయల చొప్పున అలాగే ఉత్తమ క్రీడాకారులకు 500 చొప్పున సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి అందజేశారు. ఈ సందర్భంగా కమాన్పూర్ మండల కేంద్రంలో చాలా రోజుల తర్వాత వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని దీని నిర్వహించిన సుభాష్ యూత్ క్లబ్ సభ్యులను కొని ఆడారు.

నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఇటు వంటి క్రీడలు నిర్వహించి క్రీడాకారులను వెలిక్కి తీయాలని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహిం చాలని సూచించారు. ప్రతి క్రీడాకారుడు గెలిపిదేయంగా పనిచేయాలని కోరారు. అలాగే ప్రముఖ సీనియర్ పాత్రికే యుడు జబ్బార్ ఖాన్ ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ ఆటగాడు నల్లవెల్లి శంకర్, అలవేన లక్ష్మీరాజనీ, మచ్చగిరి రాము, వెంగలి తిరుపతి, సుభాష్ యూత్ సభ్యు లు అధ్యక్షుడు చీదురాల అజయ్,పంజా సాయిరాం గౌడ్, పల్లె అనుదీప్ గౌడ్, నరేష్, పెండ్యాల అమరేశ్వర్, ప్రవీణ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నరేగా క్రిందకు వ్యవసాయం...

**రంగారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు :**
సాంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద కొత్త ఆశలు చిగురింపజేస్తోంది. ఈ పథకం కింద మునగ, కొబ్బరితో పాటు మామిడి, జామ, సీతాఫలం, నిమ్మ, దాని మ్మ, బత్తాయి, సపోటా, డ్రాగన్ ఫ్రూట్ లాంటి పండ్ల తోటలకు ప్రోత్సాహం అందిస్తోంది. ఇందుకోసం 50 నుంచి 60 శాతం సబ్సిడీ కూడా వర్తింపజేస్తోంది.చేవెళ్ల మండలంలో ఈ అవకాశాన్ని వినియోగించుకున్న పలువురు రైతులు.. గత ఆర్థిక సంవత్సరంలో 14 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ పంటలు సాగు చేశారు. ప్రభుత్వం చిన్న, సన్న కారు రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ...రైతుల అవసరం మేరకు ఎకరాను 2 నుంచి 6 యూనిట్లుగా విభజించి సబ్సిడీ అందిస్తోంది. రైతులు పామెన, గుండాల, లక్ష్మిగూ డలో 7 యూనిట్లు, మల్లారెడ్డిగూడలో 1, పల్గుట్టలో 6, అల్లవాడలో 2, గొల్లపల్లిలో 2, కౌకుంట్లలో 3 .. మొత్తం 24 యూనిట్లుగా డ్రాగన్ ఫ్రూట్ పంటను సాగు చేశారు.

**ఎకరాకు రూ.10 లక్షలు ఖర్చు**
డ్రాగన్ ఫ్రూట్ సాగులో భాగంగా ఎకరాకు 18 వేల నుంచి 20 వేల మొక్కలు నాటుతారు. మొక్కలు, సిమెంట్ పోల్స్, రింగులు, ఎరువులకు కలిపి రూ. 10 లక్షల వరకు ఖర్చు అవుతోంది.

# హెచ్‌సీఏ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
హెచ్ సీఏ వర్సెస్ ఎస్ ఆర్ హెచ్. ఇది క్రికెట్ అభిమానులకు కాస్త కష్టంగా ఉండొచ్చు కానీ.. రియాల్టీలో మాత్రం ఇదే జరుగోతంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ? సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య ఫ్రీపాస్ విషయంలో పెద్ద ఎత్తున వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. అసలు వివాదమేంటో చూస్తే.. హెచ్ సీఏ అధికారులు ఉచిత టికెట్ల కోసం బెదిరింపులు, ఒత్తిడి చేస్తున్నారని, గత రెండేళ్లుగా ఈ సమస్యలు కొనసాగుతున్నాయని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. మార్చిన 27న కూడా గొడవ జరిగినట్లు తెలుస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా హెచ్ సీఏ ఫ్రీపాస్‌ల విషయంలో గొడవ చేసిందని.. మ్యాచ్‌కు ముందు ఒక కార్పొరేట్ బాక్స్‌ను హెచ్ సీఏతాళం వేసిందని, అదనపు టికెట్లు ఇవ్వకపోతే తెరవమని బెదిరించిందని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. ఇలాంటి గొడవలు కంటిన్యూ అయితే.. తమ హోమ్‌గ్రౌండ్‌ను వేరే వేదికకు తరలిస్తామని ఎస్ ఆర్ హెచ్ వార్నింగ్ ఇస్తోంది. ఈమేరకు హెచ్ సీఏకు మెయిల్ కూడా పంపినట్లు సమాచారం. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి, బీసీసీఐకు కూడా ఫిర్యాదు చేస్తామని ఆ మెయిల్‌లో ఎస్ ఆర్ హెచ్ హెచ్చరించినట్లు వార్తలొచ్చాయి.కానీ హెచ్ సీఏ వెర్షన్ మరోలా ఉంది. అసలు ఫ్రీపాస్‌ల విషయంలో తామెవరినీ బెదిరించలేదని.. ఎస్ ఆర్ హెచ్ నుంచి ఎలాంటి అధికారిక ఈ-మెయిల్ రాలేదని, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదంటోంది. అసలు ఈ-మెయిల్ నిజంగా లీక్ అయిందా? లేక ఎస్ ఆర్ హెచ్ దీన్ని బహిర్గతం చేసి హెచ్ సీఏ పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేసిందా? అన్న ప్రశ్నలూ తలెత్తుతున్నాయి. అయితే ఇవన్నీ ఫేక్ మెయిల్స్ అన్నది హెచ్ సీఏ వాదన. మామూలుగా హెచ్ సీఏ తో ఒప్పందం ప్రకారం స్టేడియం సామర్థ్యంలో 10%.. అంటే సుమారు 3,900 టికెట్లు ఉచితంగా ఇస్తున్నారు. ఇందులో ఈ12ం కార్పొరేట్ బాక్స్‌లో 50 సీట్లు ఉన్నాయి. కానీ ఈ సీజన్‌లో ఆ బాక్స్ సామర్థ్యం 30 సీట్లేనని, అదనంగా 20 సీట్లు మరో బాక్స్‌లో ఇవ్వాలని కోరింది.ఎస్ ఆర్ హెచ్ ఈ అదనపు డిమాండ్‌ను నిరాకరించడంతో, హెచ్ సీఏ మార్చి 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ రోజున ఈ3 బాక్స్‌ను తాళం వేసిందని, అదనపు టికెట్లు ఇవ్వకపోతే తెరవమని బెదిరించిందని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. గత రెండేళ్లుగా ఇలాంటి సమస్యలు కొనసాగుతున్నాయని, ఇక సహించలేమని ఎస్ ఆర్ హెచ్. హెచ్ సీఏ ట్రెజరీకి మెయిల్ చేసిందన్నవార్తలు వచ్చాయి.నిజంగా ఎస్ ఆర్ హెచ్ ఆరోపణల్లో వాస్తముండి..హెచ్ సీఏ టార్చర్ పెడుతుంటే.. ఎస్ ఆర్ హెచ్ హోమ్‌గ్రౌండ్‌ను వీడే అవకాశం ఉంది. ఇదే జరిగితే.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు పెద్ద దెబ్బ. ఇది కేవలం క్రికెట్ సమస్యగానే కాదు..హైదరాబాద్ ఇమేజ్‌పైనా ప్రభావం ఉండే అవకాశం ఉంది. ఎఖఒ జట్టును కోల్పోవడం అంటే అటు ప్రభుత్వానికి.. హెచ్ సీఏ సామర్థ్యానికి పెద్ద తలవొంపే. ఎ హబ్‌గా పేరున్న హైదరాబాద్‌కు ఇది బిగ్ బ్లండర్ మెస్టేక్. ఎస్ ఆర్ హెచ్ ఈ విషయాన్ని బీసీసీఐ తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పింది. బోర్డు జోక్యం చేసుకుంటే, హెచ్ సీఏ పై కఠిన చర్యలు తీసుకోవచ్చు. లేకపోతే ఎస్ ఆర్ హెచ్ కి తాత్కాలికంగా విశాఖపట్నం వంటి వేరే వేదికను కేటాయించవచ్చు.అందుకే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఎస్ ఆర్ హెచ్ కు మద్దతుగాహెచ్ సీఏ కు వార్నింగ్ ఇచ్చారు. ఫ్రీ పాసుల విషయంలో సన్ రైజర్స్‌ను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్ సీఏ పై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ సర్కార్ సీరియస్ కావడంతో.. హెచ్ సీఏ ఓ సుదీర్ఘ వివరణ ఇచ్చింది. హెచ్ సీఏ పై గతంలోనూ అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. విద్యుత్ బిల్లుల విషయంలోనూ వివాదాల్లో చిక్కుకుంది. ఇప్పుడు ఫ్రీపాస్ వివాదం. మరి ఈ వివాదం ఎటు తిరిగి ఎటు పోతుందోనన్న ఆందోళన అటు క్రికెట్ అభిమానుల్లో కనిపిస్తోంది. మరి చూడాలి..ఇష్యూ చినిగి చాటవకుండా..నాలుగు గోడలమధ్యే పరిష్కారమవుతుందా.. అన్నది.?

## బెట్టింగ్ యాప్స్ పై పోరాటం...

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేశారని పలువురు సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ పై తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వీరిలో కొంతమంది విచారణకు హాజరయ్యారు.. మరి కొంతమంది విదేశాలకు వెళ్లిపోయారు. విచారణకు హాజరైన వారి స్టేట్మెంట్లను పోలీసులు రికార్డు చేసుకున్నారు.. సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ చాలామంది తమ బెట్టింగ్ యాప్స్‌కు అనవసరంగా ప్రమోషన్ చేసామని.. అందులో ఉన్న అసలు విషయాలు మాకు తెలియవని పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేసిన వారిపై తెలంగాణ పోలీసుల కంటే ముందు సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్, టూరిస్ట్ వ్లాగర్ నా అన్వేషణ అన్వేష్ ఒక యుద్ధమే ప్రకటించాడు. బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశాడు. ఆ మధ్య తెలంగాణ ప్రాంతానికి చెందిన భయ్యా సన్నీ యాదవ్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన నా అన్వేషణ అన్వేష్.. సినీ కమెడియన్ అలీని కూడా వదలలేదు. అలీపై నా అన్వేషణ అన్వేష్ తీవ్రస్థాయిల విమర్శలు చేశాడు. వందల సినిమాలు చేసిన వ్యక్తి డబ్బుల కోసం కక్కుర్తి పడి ఇలాంటి యాప్స్‌కు ప్రమోషన్ చేయడం ఏంటని మండిపడ్డాడు. ఇప్పుడు తాజాగా ఒకప్పటి టీవీ యాంకర్.. తీన్మార్ వార్తలు తో ప్రాచుర్యం పొందిన సావిత్రి అలియాస్ శివ జ్యోతి పై విమర్శలు చేయడం మొదలుపెట్టాడు..సావిత్రి అలియాస్ శివ జ్యోతి ఒకప్పుడు ఓ చానల్లో తీన్మార్ వార్తలకు ప్రజెంటర్‌గా వ్యవహరించేది.. ఆ తర్వాత కొంతకాలానికి మరో ప్రముఖ ఛానల్లోకి వెళ్లిపోయింది. అనంతరం ఆమెకు సోషల్ మీడియాలో విపరీతమైన పాపులారిటీ వచ్చింది. బిగ్ బాస్ టీవీ షోలో కూడా పాల్గొంది. రీచ్ పెరగడంతో సోషల్ మీడియాలో కూడా విపరీతమైన హైప్ వచ్చింది. సొంతంగా వీడియోలు చేయడం మొదలుపెట్టింది. భర్త గంగూలితో కలిసి ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వీడియోలను వ్లాగ్ రూపంలో తన యూట్యూబ్ ఛానల్‌లో పోస్ట్ చేయడం మొదలుపెట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అలియాస్ బిఆర్ఎస్‌కు అనుకూలంగా ప్రచారం చేసింది. గులాబీల జెండాలమ్మ అనే పాటకు డ్యాన్స్ చేసి సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. అయితే శివ జ్యోతి ఆ మధ్య కొన్ని బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేసింది. అయితే వాటినే ఇప్పుడు నా అన్వేషణ అన్వేష్ ప్రధానంగా ప్రశ్నిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేయడం వల్లే శివ జ్యోతి భారీగా సంపాదించారని.. హైదరాబాదులో ఖరీదైన ప్లాట్ ఉందని.. మహ బూబ్ నగర్ జిల్లాలో హైవే పక్కన భూమి కూడా కొనుగోలు చేశారని.. నా అన్వేషణ అన్వేష తన వీడియోలో ఆరోపించాడు.. అయితే నా అన్వేషణ అన్వేష్ చేసిన వ్యాఖ్యలను కొంతమంది సమర్థిస్తుండగా.. మరి కొంతమంది విమర్శిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రభుత్వం నిషేధిస్తే.. సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ ఎందుకు ప్రచారం చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ముందుగా ప్రభుత్వాన్ని నిలదీయాలని.. ఆ తర్వాతే సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ జోలికి రావాలని సూచిస్తున్నారు. " వారేం అన్యాయం చేయలేదు. ఇంకొకరిని మోసం చేయలేదు. తమకు ఉన్న పాపులారిటీ కి తగ్గట్టుగానే మాట్లాడారు. బెట్టింగ్ లో పాల్గొనాలని.. డబ్బు ఇందులో పెట్టాలని చెప్పలేదు కదా అని" నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు.

## సన్న బియ్యం పంపిణీ

**కరీంనగర్ రూరల్,తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూర్ గ్రామంలో ప్రారంభించారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధనవంతుడు పేదవాడు ఒకే రకమైన భోజనం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్లు దండుకున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ పేదలకు పట్టెడన్నం పెట్టాలని ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, కాంరెడ్డి రాంరెడ్డి, నరేష్ రెడ్డి,నారాయణ గౌడ్, ఆర్ఐలు కనుకరాజ్, వాస్తవిక్ గౌడ్, తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్,ప్రశాంత్ రెడ్డి, డీలర్ అనిత పాల్గొన్నారు.

## రేవంత్ చిత్రపటానికి పాలభిషేకం

**మేడ్చల్, తెలంగాణ ముచ్చట్లు :**
మేడ్చల్ మునిసిపల్ పరిధి గ్రంథాలయం సమీపంలో రేషన్ షాప్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం రేషన్ కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పేదవాడికి కడుపునిండా మూడు పూటలా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపుతు పాలాభిషేకం చేశారు.దొడ్డు బియ్యం స్దానంలో సన్న బియ్యం పొందడంతో లబ్దీదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

# రేషన్ షాపుల ముందు ప్రధాని ఫొటో పెట్టాలి



**భీమదేవరపల్లి,తెలంగాణ ముచ్చట్లు :** రేషన్ షాపుల ముందు ప్రధాని మోదీ ఫొటో పెట్టాలని, లేకుంటే ఆందోళనలు నిర్వహిస్తామని బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక వింత రాజకీయం కాంగ్రెస్ పార్టీ చేస్తుంది. గత ఐదు సంవత్సరాలుగా ఉచితంగా బియ్యం నరేంద్ర మోడీ ఇస్తుంటే ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ఒక్క కిలోకి 40 రూపాయలు వెచ్చించి ప్రజలకు అందిస్తున్నా నరేంద్ర మోడీ ఫోటో పెట్టకపోవడం కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి. మరియు స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోటోను మాత్రమే పెట్టడం చాలా బాధాకరం అన్నారు. భీమదేవరపల్లి మండలంలో రేషన్ షాపుల ముందు నరేంద్ర మోడీ ఫోటోలు పెట్టాలని ఎమ్మార్వో ని అడగగా మాకు ఎలాంటి ఇన్స్ట్రక్షన్స్ లేవు స్టేట్ గవర్నమెంట్ నుంచి చెప్పడం లేదన్నారని ఆయన చెప్పినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రజలకు అర్థమయ్యే రీతిలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించాలి తప్ప అధికారం ఉంది కదా అని ప్రజలను మభ్య పెట్టడం కరెక్ట్ కాద న్నారు. రాబోయే రోజులలో అన్ని గ్రామాల ముందు నరేంద్ర మోడీ ఫోటో ప్రభుత్వం కేటాయించకపోతే. భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల శాఖ ద్వారా అన్ని రేషన్ షాపుల ముందు నరేంద్ర మోడీ ఫోటోలు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్. సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య. ప్రధాన కార్యదర్శి గుండెల్లి సదానందం, మండల ఉపాధ్యక్షులు దొంగల వేణు, ఓబీసీ మూర్చా అధ్యక్షులు దొంగల రాణా ప్రతాప్, శక్తి కేంద్రం ఇన్చార్జులు బైరి సదానందం, శనిగరపు ఐలయ్య, కాలేరు వికాస్, బొల్లంపల్లి శ్యామ్, బొజ్జపురి పృథ్వీరాజ్, కత్తుల విజయ్, పట్ల అఖిల్ తదితరుల పాల్గొన్నారు.

# 'సామాజిక న్యాయ సాధన'ను విజయవంతం చేయాలి




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** ఈ నెల 6 నుండి ఏప్రిల్ 14తేది వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తెలిపారు. మంగళవారం ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ మన దేశంలోనే ఉన్నది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని, మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషం. కులం, మతం, ప్రాంతం, లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని, కార్మికవర్గాన్ని ఐక్యం కానివ్వకుం డా దారికడ్డంగా, ముళ్ళ కంచెలా వున్నాయి. దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలక వర్గాలు కార్మిక వర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారు. దాంతో కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడు కుంటున్నాయి. సమాజంలో అన్నిరకాల దోపిడీ, అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు తన ఆవిర్భావం నుంచి పని చేస్తున్నది. సామాజిక అణచివేత, వివక్ష, దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామికవర్గ ఐక్యత కోసం కృషి చేస్తున్నామన్నారు.ఏప్రిల్ 6న కార్మికోద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణదివే వర్ధంతి, ఏప్రిల్ 10న శ్రామిక మహిళా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన ఉద్యమనేత విమల రణదివే జయంతి, ఏప్రిల్ 11న భారతీయ సామాజిక సంఘసంస్కర్త జ్యోతిరావూలే జయంతి, ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత, సామాజికోద్యమకారుడు బి.ఆర్. అంబేద్కర్ జయంతులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుందన్నారు. రాష్ట్రంలో నేటికీ ఇంకా అక్కడక్కడ పరిశ్రమల్లో, విద్యాలయాల్లో, పని ప్రదేశాల్లో చాపకింద నీరులా కులవివక్ష కొనసాగుతున్నది. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ ఉద్యోగులూ వివక్ష, దాడులకు గురవుతూనే ఉన్నారు. సమాజంలో ఉన్న వివక్ష, సహచర ఉద్యోగులు, కార్మికులు పాటి స్తున్న వివక్ష ఈ రెండింటినీ వారు అనుభవించాల్సి వస్తున్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న లోపం వల్ల పదోన్నతులు దక్కడం లేదు. దళిత ఉద్యోగుల ఎడల రిజర్వేషన్ కేటగిరీ అంటూ చిన్న చూపు చూస్తున్నారు. డ్యూటీ చేస్తున్న పని ప్రదేశాలు మధ్యాహ్నం లంచ్ చేసే దగ్గర కూడా వివక్ష కొనసాగుతుందని ఆవేదన చెందారు. వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాం తాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. దేశ భక్తి ముసుగులో మతం పేరుతో శ్రామిక ప్రజలు, కార్మికుల్లో చిచ్చు పెడుతున్నది. దళితులు, గిరిజనులు, మహిళల పై విచ్చలవిడిగా దాడులు చేస్తున్నది. రాజ్యాంగ స్ఫూర్తిని భగ్నం చేస్తున్నది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి అగ్ర నాయకత్వమే బహిరంగంగా ప్రకటించింది అన్నారు.29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చి కార్మిక హక్కులను హరించనున్నది. యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, సంఘటిత శక్తి, బేరసారాల హక్కులపై దాడి చేస్తూ కార్పొరేట్ల లాభాలకు కార్మికవర్గాన్ని బలి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితులపై 128 కుల దురంహకార హత్యలు జరిగాయి. భువనగిరిలో అంబోజీ నరేష్ను హతమార్చినపుడు, మంథనిలో మధుకర్ను కులదురహంకారంలో అమానుషంగా అంతమొందించి నపుడు, నిజామాబాద్ జిల్లా కోటగిరిలో ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్పై దాడి చేసి ఊరేగించి అవమాన పర్చినపుడు, తుక్కుగూడ దళిత హెడ్మాస్టర్ రాములుపై మతోన్మాదులు రెచ్చిపోయి దాడి చేసి అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థి కాళ్ళు మొక్కించినపుడు ఈ చర్యలన్నింటినీ నిరసిస్తూ సిఐటియు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టిందన్నారు. సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్లో సిఐటియు అనుబంధ సంఘాలన్నీ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ. రమ, వి.ఎస్. రావు, పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం



**చిన్నకోడూరు, తెలంగాణ ముచ్చట్లు :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అనంత సాగర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు అందిస్తున్న ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దార్ హరికిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ మాట్లాడుతూ దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని, ప్రజా ప్రభుత్వ లక్ష్యం పేద ప్రజల సంక్షేమం అని ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే పథకాన్ని ముఖ్యమంత్రి ఉగాది సందర్భంగా హుజూర్నగర్ వేదికగా ప్రారంభించారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రతితం ఉచితంగా సన్నబియ్యం అందించబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్, అనంత సాగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెట్ల అజయ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దొంతరబోయిన సంపత్,రేషన్ డీలర్ భూంపల్లి సత్తయ్య,మాజీ ఎంపీటీసీ గంగ సరిత పర్శరాములు, మాజీ సర్పంచ్ చామకూర విజయ లింగం, వివిధ పార్టీల నాయకులు పిన్నింటి చందు,తాళ్లపల్లి రాజేష్ గౌడ్,మెట్ల వేణు,చెరుకు కొమురయ్య పాల్గొన్నారు.

**చందులపూర్‌లో..**

పేదలకు కడుపునిండా పట్టెడు అన్నం పెట్టడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారని చిన్న కోడూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపు హరిబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చందులపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సూరం ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొమ్ముగల లక్ష్మణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సూరగోని పాపమ్మ, దుబ్బ స్వరూప, రాచకొండ కనకయ్య అనుపాటి విజయ్ కుమార్, కొమ్ముగల భూపతి గ్రామ కాంగ్రెస్ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి అనుపాటి మహిపాల్ రెడ్డి కొమ్ముగల వెంకట్ డీలర్ కాసర్ల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్‌లో..**



**కుత్బుల్లాపూర్ తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్ ఆధ్వర్యంలో గాజులరామారంలోని శ్రీ రామ్ నగర్ -బి, సుభాష్ చంద్ర బోస్ నగర్ -బి, పి . పి నగర్, లెనిన్ నగర్,శ్రీనివాస్ నగర్, కైసర్ నగర్ లో ప్రారంభించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, గఫ్ఫార్, సమీర్ ఖాన్, అజయ్, శ్రీనివాస్ గుప్తా, అసిఫ్, రెహానా బేగమ్, ఖలీమ్, రహీమ్, బోయిని వెంకటేష్, ఐ మధ్, పటోళ్ల లక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.




## గురుకుల సెట్ ఫలితాలలో
# 'షైన్' విజయకేతనం

**నర్సంపేట, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ గురుకుల సెట్ ఫలితాలలో షైన్ గ్రూప్ కోచింగ్ సెంటర్ నర్సంపేట్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయిలో 54 ర్యాంకు జిల్లా స్థాయిలో బాలికల విభాగంలో తిప్పారపు భవ్య శ్రీ మొదటి ర్యాంకు సాధించింది. రాష్ట్రస్థాయిలో 113 వ ర్యాంకు జిల్లాస్థాయిలో బాలికల విభాగంలో మూడవ ర్యాంకు అలాగే రాష్ట్రస్థాయిలో 276 ర్యాంక్ జిల్లా స్థాయిలో 8వ ర్యాంకు ఉట్కూరు లక్కీ సాధించాడు. వీరిని మేనేజ్మెంట్ సత్కరించింది. ఈ సందర్భంగా షైన్ గ్రూప్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకులు దుడ్డి శ్రీధర్ మాట్లాడుతూ స్టేట్ ర్యాంకులు రావడం చాలా సంతోషకరంగా ఉందని, అలాగే విద్యార్థులు మంచి స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గడువు పెంచినందుకు
# కృతజ్ఞతలు: ఏబీఎస్ఎఫ్

**నర్సంపేట, తెలంగాణముచ్చట్లు :**

రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు పెంచినందుకు ప్రభుత్వానికి ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులు, మీసేవ కేంద్రాల వద్దకు వెళ్లిన క్రమంలో, సాంకేతిక లోపం ఉండడంతో, కులం ఆదాయం నివాసం, దరఖాస్తు, వెబ్సైట్ రాకపోవడంతో, నిరుద్యోగులు అర్హులైన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ, ఓబిసి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శనివారం ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ట్విట్టర్ ద్వారా తెలియపరచిన వెంటనే రాత్రి, సమయంలో ఉపముఖ్యమంత్రి, బట్టి విక్రమార్క రాష్ట్రవ్యాప్తంగా, స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకునే, వారికోసం ఏప్రిల్ 14 వరకు గడువు పెంచి, మరియు, మండల కార్యాలయాల్లో, మున్సిపల్ కార్యాలయంలో, రాజీవ్ యువ కిరణాలు పథకం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల నుండి మ్యానువల్ దరఖాస్తు, స్వీకరించాలని జిల్లా కలెక్టర్లకు, సూచించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞత లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ వినయ్, రాజు మహేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి ఇవ్వాలి

**నర్సంపేట, తెలంగాణ ముచ్చట్లు :**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఎన్ఎస్యుఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా చిలుపూరి భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నర్సంపేట నియోజకవర్గ పరిధిలో బలోపేతం చేసి మొదటి నుండి ఎన్ని అవకాశాలు వచ్చినా వదులుకొని కాంగ్రెస్ పార్టీ వీడకుండా కార్యకర్తలని కంటికి రెప్పలా కాపాడుకుంట నర్సంపేటని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మాధవ రెడ్డికి క్యాబినెట్లో మంత్రి స్థానం కల్పించాలని అధిష్టానన్నీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

# వినియోగదారులు నకిలీ వస్తువులు కొని మోసపోవద్దు




**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** వినియోగదారుల సమాచార కేంద్రం కమిటీల ఆధ్వర్యంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారి బుక్లెట్‌తో నకిలీ కల్తీ పదార్థాలు, వస్తువులను కొని నష్టపోవద్దని మోసపో వద్దని ప్రచారం నిర్వహించారు. భారత దేశంలో ఉన్నటువంటి ఐఎస్ఐ, హాల్ మార్క్, ఎఫ్ఎస్ఎస్ఏఐ, ఆగ్‌మార్క్, మొదలైన ప్రభుత్వ ట్రేడ్ మార్కులు ఉన్న ఆహార పదార్థాలు మరియు వస్తువులను మాత్రమే కొనడం గాని అమ్మడం గాని చేయాలని ట్రైడ్ మార్కులు లేకుండా అమ్మడం కొనడం చేయరాదని ట్రైడ్ మార్కులు లేని నకిలీ వస్తువులు ఎక్కడ కనిపించినా సంబంధిత అధికారులకు టోల్ ఫ్రీ నెంబర్లు మరియు వాట్సాప్ నెంబర్లు 880000 1915, 1800114000 ,180042 500333, 1915 డ్రగ్స్‌కు 18005996969 ఆబ్కారీ కు 18004252523 మరియు ఆహార పదార్థాలు కల్తీకి9868686868, 1800112100 నెంబర్ల ద్వారా ఫిర్యాదులు చేయవచ్చున్నారు. నర్సంపేట పట్టణంలోనూ ఆర్డిఓ, జిల్లా నీటిపారుదల శాఖ , ఐ సిడిఎస్ , ఫైర్ స్టేషన్ మార్కెట్ సెక్రటరీ, తాసిల్దార్, పశుసంవర్ధక శాఖ అధికారి, సివిల్ సప్లై స్టాక్ పాయింట్లు, వ్యవసాయ శాఖ అధికారి, ఆబ్కారి శాఖ అధికారి, ఆర్టీసీ డిఎం, ఎఫ్ ఆర్ ఓ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, చెన్నారావు పోలీస్ ఎస్సై, నర్సంపేట మున్సిపల్ కమిషనర్, మరియు వరంగల్ జిల్లా పౌర సరఫరాల అధికారి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్, ఎక్సైజ్ సూపర్ ఇండెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్టర్ అధికారి మొదలైన అధికారులను వారి వారి కార్యాలయాల్లో కలిసి బుక్‌లెట్లు అందజేశారు. వినియోగదారుల డీసీఐసీలు గిరగాని సుదర్శన్ గౌడ్ కే.శ్రీనివాసరావు బెజ్జంకి ప్రభాకర్, నాగిల్లి సారంగం, వెంకటాచారి, రాము పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి సీఎం అధిక ప్రాధాన్యం



**కూకట్‌పల్లి, తెలంగాణ ముచ్చట్లు :** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయినగర్‌లోని రేషన్ షాపులో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సన్న బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. పేద ప్రజలు మార్కెట్లో సన్న బియ్యాన్ని కొనలేని పరిస్థితిని గమనించిన ప్రభుత్వం మహత్తరమైన ఆలోచన చేసి పేదలు కూడా సన్న బియ్యం ఎందుకు తినకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముందు చూపు ఆలోచన రావడం ఎంతో అబ్బుతమైన కార్యక్రమమని అన్నారు. పేదల కోసం ముందు చూపు కలిగిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు. ఏప్రిల్ 1న పేదలకు పండగ లాంటిదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డికి రేషన్ షాపు యజమాని వెంకటస్వామి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాంగ్రెస్ పార్టీ దళిత నేత జెల్లా శివ,చింటు, మనోజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలి

**ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండించాలి**
**సీపీఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి**

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని, ఖండిస్తూ హెచ్‌సీయూ భూముల వేలం పాటంను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హెచ్‌సియు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో హనుమకొండ సుబేదారి పోలీసులు సీపీఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డిని, జిల్లా నాయకులను, ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. హెచ"సీయు భూముల రక్షణ కోసం సిపిఎం రాష్ట్ర కమిటీ ధర్నాకు పిలుపునివ్వగా వెళ్లకుండా ముంద స్తుగా సిపిఎం నాయకులు బోట్ల చక్రపాణి కెవిపి ఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అలాగే ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ జిల్లా ఉపా ధ్యక్షులు బోచ్చు కళ్యాణ్ జిల్లా సహాయ కార్యదర్శి జశ్వంత్ పరకాల మండల అధ్యక్ష కార్యదర్శు లు బోచ్చు ప్రశాంత్ ఈశ్వర్ ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మ కానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించు కోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభు త్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తు న్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మ కానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వ విద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభు త్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయ డాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం తీవ్ర అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరు ద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించ డాన్ని ఖండిస్తున్నామని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# హెచ్‌సీయూ భూముల జోలికొస్తే ప్రభుత్వానికి పతనం తప్పదు



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదని విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభు త్వాన్ని హెచ్చరించారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హెచ్‌సియు విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ, హెచ్‌సియు భూములను పెట్టుబడిదారులకు కట్ట బెట్టాలనే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించు కోవాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి, మొదటి గేటు వద్ద దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులకు విద్యార్థి సంఘ నాయకులకు మధ్య తీవ్రమైన తోపులాట జరిగింది. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మొదటి గేటు ముందు ఉన్న ప్రధాన రహదారిపై గంటసేపు రాస్తారోకో నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్.సి.యు. విద్యార్థుల పట్ల అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ, అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములు తమకే దక్కాలని ప్రశ్నించిన హెచ్.సి.యు. విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ అత్యంత పాశవికంగా అణచివేసే చర్యలకు ఒడిగడుతున్నది. ప్రజా పాలన ముసుగులో రియల్ ఎస్టేట్ పెట్టుబడుదారి కార్పొరేట్ కంపెనీలకు యూనివర్సిటీ భూములను అప్పనంగా కట్టబెట్టే కుట్రపూరిత చర్యలను ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. హెచ్‌సియు. విద్యార్థులపై లాఠీఛార్జీకి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకొని, అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, జరిగిన సంఘటనలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి లోకానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, బిఆర్ఎస్‌వి, యుఎస్ఎఫ్ఐ, డిఎస్‌ఏ, పిడిఎస్‌యు, ఎంఎస్ఎఫ్, ఎస్ఎస్‌యు, బిఎస్‌యు, బిఎస్ఎఫ్, విద్యార్థి సంఘాల నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి,భాష బోయిన సంతోష్, బి.నరసింహారావు ,బైరపాక ప్రశాంత్, జెట్టి రాజేందర్, మాచర్ల శరత్ చంద్ర, సుమన్, మాలోత్ రాజేష్, కె.శ్రావణ్, గణేష్, మర్రి మహేష్ ,ఇ.సాయి కుమార్,ఎ.గణేష్, మచ్చ పవన్ కళ్యాణ్, శివ నాస్తిక్,గణేష్, యాదగిరి, వేల్పుల చరణ్ ,ప్రణీత్, వంశీకృష్ణ, వీరు,సూర్య కిరణ్, రంజిత్, దామోదర్, అఖిల్, రాజేష్, తిరుపతి పాల్గొన్నారు.

# నిర్బంధం ఆపకుంటే ప్రభుత్వానికి పతనం తప్పదు

**సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎం. సాగర్**


**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ భూముల వేలాన్ని వెంటనే ఆపాలని, ప్రజా ఉద్యమాలపై పోలీసు నిర్బంధాన్ని ఆపకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదని సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం. సాగర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సెంట్రల్ యూని వర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని అక్రమంగా విద్యార్థి నేతలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని అప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమం జసం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తూ లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు విద్యార్థినేతలపై కేసులు పెట్టి వేధింపులకు పాల్పడడం మానుకోవాలని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఇప్పుడిప్పుడే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో విద్యను అభ్యసించేందుకు వెళుతున్న క్రమంలో విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించే కుట్రలో భాగంగా ఈ చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని, ఈ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు . రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను సిపిఎం నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# ప్రజా సేవే లక్ష్యం: భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్



**చిట్యాల, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సన్న బియ్యం ఇవ్వాలనే గొప్ప ఆలోచనతో ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తుందన్నారు అలాగే ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హేమ లతోపాటు సంబంధిత అధికారులు కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు కామెడీ రత్నాకర్ రెడ్డి ముకిరాల మధు వంశీకృష్ణ చిలుకల రాయ కోమురు మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి నాయకులు దబ్బేట అనిల్ బొట్ల రవి బుర్ర లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన



**కూకట్‌పల్లి, తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సూచన మేరకు, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని 114 కెపిహెచ్‌బి డివిజన్ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు శేరి సతీష్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా బీఆర్ఎస్ ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే గరీబి హటావో అనే బాటలో నడుస్తుంది. గతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రోటి కపడ ఔర్ మకాన్ అనే నినాదం మీద కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల పట్ల వెన్నుదన్నుగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండారగల్ల సంజీవ రావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, బి.బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రేష్మ, యమున, దేవ సహాయం రవి, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి తరలిన బీసీ సంఘం నాయకులు

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
బీసీలకు 42% రిజర్వేషన్ పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టాన్ని చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు ఈ నెల 2న ఢిల్లీలో జరిగే బిసి పోరుగర్జనకు నర్సంపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బిసి సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం కాజీపేట రైల్వే స్టేషన్ నుండి తరలి వెళ్లారు. కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ చెన్నారావుపేట మండల నాయకులు చెన్నూరి రవి ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట నాయకులు నూనె రంజిత్, మారపాక రమేష్, కారుపోతుల శ్రీదేవి, కోడూరి శ్రీదేవి, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్, బీసీ సంఘం నాయకులు, కారుపోతుల వీరభద్రయ్య, బండి వెంకటేశ్వర్లు, చాగంటి రమేష్, అమ్మ రమేష్, బర్ల యాకయ్య పాల్గొన్నారు.

# టీపీసీసీ ఛీఫ్ బ్లాక్ బెల్ట్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**
పాలిటిక్స్‌లో ప్రత్యర్థులపై మాటల దాడి చేసే టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కమార్ గౌడ్ రేర్ ఫీట్ సాధించారు. కరాటేలో అత్యున్నతమైనదిగా చెప్పుకునే బ్లాక్ బెల్ట్ డాన్ 7 సర్టిఫికేట్ సాధించారు. సికింద్రాబాద్ వెస్ట్‌మారేడ్‌పల్లి రోడ్డులోని వైడబ్ల్యూసీఏలో జరిగిన నైపుణ్య పరీక్షలో ఆయన ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమి కరాటే బ్లాక్ బెల్ట్ సర్టిఫికేట్ అందుకున్నారు. జచిఅంలో 3 గంటల పాటు జరిగిన పరీక్షలో మహేష్ కుమార్ గౌడ్ నెగ్గారు. ఈ సందర్భంగా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ కరాటే తన జీవితంలో ఓ భాగమని చెప్పారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు పిల్లలను ఒక కంప్యూటర్ కిడ్స్ మాదిరి తయారు చేస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు.క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని.. శారీరక ఆరోగ్యానికి క్రీడలు, వ్యాయామం ఎంతో అవసరమని అన్నారు. 2027 ఆసియా కరాటే పోటీలను నగరంలో నిర్వహిస్తామని తెలిపారు. కాగా, మహేష్ కుమార్ గౌడ్‌కు కరాటేలో మంచి పేరు తెచ్చుకున్నారు. 2006లో ఆయన 6వ డాన్ బ్లాక్ బెల్ట్ సాధించారు. ప్రస్తుతం తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కరాటేలో ఆయన ఎన్నో విజయాలు సాదించారు. ఇక ఇటీవల నాలుగో నేషనల్ కియో కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కమార్, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కరాటే అసోసియేషన్ తరఫున బ్లాక్ బెల్ట్ ప్రధానం చేశారు.కరాటేలో ర్యాంకుల విషయానికొస్తే.. ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమి మన దేశంలో కరాటే నేర్చుకునేవారికి ఒక పద్ధతి ప్రకారం ర్యాంకులు ఇస్తుంది. ఇందులో క్యూ (రంగుల బెల్టులు), డాన్ (బ్లాక్ బెల్టులు) ఉంటాయి. ఒకినావా కరాటే పద్ధతిలో 10 డాన్ ర్యాంకులు ఉంటాయి. కరాటేలో సత్తా చాటిన టీపీసీసీ.. బ్లాక్ బెల్ట్ డాన్ 7 ప్రధానం

**బ్లాక్ బెల్ట్ ర్యాంకులు ఇలా..**

షోడాన్ (1వ డాన్): ఇది మొదటి బ్లాక్ బెల్ట్ ర్యాంకు. కరాటేలో ప్రాథమిక విషయాలు నేర్చుకున్నవారికి ఇస్తారు. నిడాన్ (2వ డాన్): కరాటేలో నైపుణ్యం, విషయాలపై అవగాహన పెరిగిన వారికి ప్రధానం చేస్తారు.సండాన్ (3వ డాన్): ఇది కరాటేలో మరింత నైపుణ్యం సాధించారని తెలియజేస్తుంది.యోండాన్ (4వ డాన్): కరాటేలో సీనియర్ స్థాయి నైపుణ్యం ఉందనే విషయాన్ని చూపిస్తుంది. గోడాన్ (5వ డాన్): దీనిని “మాస్టర్” అని కూడా అంటారు.రోకుడాన్ (6వ డాన్): ఇది కరాటేలో చాలా గొప్ప నైపుణ్యం స్థాయిని సూచిస్తుంది. దీనిని “రెన్షి” అని కూడా అంటారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in